ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, చినరాజప్ప పిలుపు,

రాజమహేంద్రవరం, సెప్టెంబరు, 15, రాష్ట్రంలో తాగునీరు, సాగునీరు కొరత లేకుండా ప్రభుత్వం ప్రతి స్థాయిలో నీరు అందేలా కృషి చేస్తుందని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు హోం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు, శుక్రవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలసిరికి హారతి కార్యక్రమం భాగంగా ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద జలసిరికి హారతి ఇచ్చారు. అంతకు ముందు ఇంజనీర్స్ డే సందర్భంగా మోక్షగుండం విశ్వేశ్వరయ్యం విగ్రహం వద్ద చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా హోం మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా తీర్చి దిద్దేందుకు గాను జలవనరుల శాఖ ద్వారా 50 ప్రాజెక్టులు 60 వేల కోట్ల రూపాయలతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వీటిలో 30 ప్రాజెక్టు పనులు పూర్తి కావస్తున్నాయి అన్నారు, కరువు నివారణకు చర్యలలో రాష్ట్ర ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేసి 1600 కోట్ల రూపాయల పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి నదినుండి కృష్ణా నదికి నీరు మళ్ళించడం జరిగిందని దీని ద్వారా లక్షలాది ఎకరాలకు సాగు నీరు, పలు గ్రామాలకు త్రాగు నీరు అందించడం జరిగిందన్నారు, పట్టిసీమ ప్రాజెక్టు వలన రైతాంగం ఎంతో లబ్ధి పొందింది అన్నారు,

తూర్పు గోదావరి జిల్లాలో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం 1600 కోట్ల రూపాయలతో పూర్తి చేయడం జరిగిందని దీని ద్వారా ఉత్తరాంధ్ర జిల్లాల రైతులకు సాగు నీరు, గ్రామాల్లో త్రాగు నీరు అందించడంతో పాటు, విశాఖ పట్నం త్రాగు నీరు అందిస్తున్నామని అన్నారు, పోలవరం డిసెంబర్ 2018కి పూర్తి అయ్యేట్లు పనులు వేగవంతం చేయడం జరిగిందని, తద్వారా లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందించడం జరుగుతుంది అన్నారు, ప్రతి నీటిబొట్టును కూడా ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు నీటిని ఒక్కొక్క బొట్టు తీయడం జరగాలి అన్నారు, ఇంకా జలసంరక్షణకు రాష్ట్రంలో పలు చెరువులను మరమ్మత్తులు చేయడం జరిగిందని కూడా తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులు పూర్తి అయ్యేందుకు ప్రజా సహకారం, ఎంతో అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జలసిరి కార్యక్రమం సెప్టెంబరు 14, 15, 16, తేదీల్లో అన్ని నదుల వద్ద కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం రాజమహేంద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అర్బన్ శాసన సభ్యులు డా॥ ఆకుల సత్యనారాయణ, నగర మేయర్ పంతం రజనీ శేషసాయి, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ సుమిత్ కుమార్, సబ్ కలెక్టర్ CM సాయి కాంత్ వర్మ, ఇరిగేషన్ SE N కృష్ణారావు, EE, R మోహన్ రావు, రూరల్ తహసిల్దార్ K. పోసయ్య, MDO రమణారెడ్డి, డిప్యూటీ మేయర్ వాసిరెడ్డి రాంబాబు తదితర పలు అధికారులు పాల్గొన్నారు,

(సమాచారశాఖ)